


2014 జనవరి 6

## దివ్య దర్పణదాత తో సంతుష్ట మణి యొక్క ఆత్మిక సంభాషణ

### స్మృతికి రావలసిన మొదటి విషయము

నేను నా కళ్ళు తెరిచిన మొదటి క్షణం, నేను ఒక ఆత్మ అని భావిస్తాను: నేను మధురమైన ఇంటి నుంచి, ఈ ప్రపంచానికి ప్రకాశం యొక్క వెలుగులు ఇవ్వడానికి వచ్చాను.

### నేను ఎవరు?

నేను సంతుష్ట మణి ఆత్మను. నాకు ఒక్కరితో సర్వ ప్రాప్తుల అనుభవం జరిగింది. నేను 'ఇచ్చా మాత్రం అవిద్య' స్తితిలో ఉన్నాను. ఈ స్మృతి నన్ను సంపూర్ణ సంతుష్టవంతుడిగా చేస్తుంది.

### నేను ఎవరికి చెందుతాను?

బాబా తో ఆత్మ యొక్క సంభాషణ:

మధురమైన బాబా.. గుడ్ మోర్నింగ్..

నేను జన్మ జన్మల నుంచి నా యొక్క మనో కామనలను పూర్ణం చేసుకోడానికి మనుష్య ఆత్మల యొక్క సహాయం తీసుకున్నాను.అనేక చోట్లకు తిరుగుతూ నా యొక్క భుద్ధి బలహీనంగా తయారయింది. బాబా! ఈ జీవితంలో మీరు నాకు సర్వ ప్రాప్తులు ఇచ్చారు. మధురమైన బాబా! కేవలం మీరు మాత్రమే నన్ను గమ్యానికి తీసుకెళ్ళగలరు.

అత్మలో బాబా యొక్క సంభాషణ:

మధురమైన పిల్లవాడా..లేచి నాతో కుర్చో...

ఎప్పుడైనా నీవు అసంతుష్టంగా అయితే, బాబా ద్వారా లభించిన అలౌకిక దర్పణంలో నిన్ను నువ్వు చూసుకో. ఈ ఆత్మిక దర్పనాన్ని ఎల్లప్పుడూ నీ దగ్గర ఉంచుకొని, అనేక సార్లు నీ

ముఖాన్ని అందులో చూసుకొనే అలవాటు చేసుకో. ఎలాగైతే స్థూల అద్దంలో నీ మొఖాన్ని చూసుకొని సరిచేసుకుంటావో, అలాగే జ్ఞానరూపి దర్పణంలో నీ ఆత్మిక స్వరూపాన్ని సరిచేసుకో. దివ్య గుణాల దర్పణంలో స్వయాన్ని చూసుకొని దేహాభిమనాన్ని తొలగించుకో.

ఈ పురుషార్థం నిన్ను సదాకాలనికి సంతుష్టంగా తయారుచేస్తుంది.

ప్రేరణ పొందుట:

నా మనస్సులో భౌతిక అలోచలను తీసివేసి.. మనస్సును శాంతి సాగరుడైన.. బాబా మీద ఏకాగ్రం చేస్తాను... బాబా నుంచి సేవ కొరకు పవిత్రమైన, ప్రేరణ కలిగించే సంకల్పాలను పొందుతున్నాను.

బాబా నుంచి వరదానములను పొందుట:

సూక్ష్మ వతనంలో నా ఫరిస్తా స్వరూపాన్ని ధారణ చేస్తున్నాను.. బాబా యొక్క ప్రియమైన, పవిత్రమైన మరియు శక్తివంతమైన దృష్టి ద్వారా బాబా నాకు వరదానాలు ఇస్తున్నారు.

నీ ప్రకాశమాయ స్వరూపం 'హోప్ లెస్' లో కూడా 'హోప్' ను తయారు చేస్తుంది మరియు నిరాశ చెందివున్న ఆత్మలకు ధైర్యం ఇస్తుంది. నీ యొక్క ప్రకాశం ఆత్మల యొక్క బలహీనతలను తొలగించి, వారిలో దాగివున్న శక్తులను ప్రజ్వలితం చేస్తుంది.

బేహద్ సూక్ష సేవ (చివరి 15 నిమిషాలు..)

నేను పై వరదానాన్ని దాతగా అయ్యి ఈ ప్రపంచానికి ఇస్తున్నాను. నేను ఈ వరదానాన్ని బాబా నుంచి తీసుకుని ఈ మొత్తం ప్రపంచానికి నా శుభ సంకల్పాలతో బహుమతి రూపములో ఇస్తున్నాను... నా ఫరిస్తా స్వరూపంలో ఈ భూప్రపంచాన్ని చుట్టి వస్తూ ఆత్మలందరికి ఈ వరదానాన్ని ఇస్తున్నాను.

నిద్రకు ఉపక్రమించే ముందు:

నేను శబ్దానికి అతీతమైన స్తితిలో స్తితమౌతున్నాను. ఈ రోజు నేను మానసికంగా కాని, భౌతికంగా కాని ఎవరికీ ఆకర్షితం కాలేదు కదా అని పరిశీలించుకుంటున్నాను. నేను ఎవరితోనైన అగౌరవంగా ప్రవర్తించానా? అని చెక్ చేసుకుంటున్నాను. ఒక వేళ అలా చేసి వుంటే బాబాకి చెబుతున్నాను. ఏవైనా భౌతిక ఆకర్షణలకు లేదా స్వార్ధ ప్రయోజనాలకు లోను కాలేదు కదా? ఈ రోజు నేను చేసిన

కర్మలను చార్ట్ లో రాసి 30 నిమిషాల యోగం ద్వారా ఆ కర్మల యొక్క ప్రభావాన్ని తొలగిస్తున్నాను. నేను శుద్ధమైన మరియు నిర్మలమైన హృదయంతో నిద్రిస్తాను.